వాయిస్ టుడే
జనహితం - మనహితం
హైదరాబాద్
శుక్రవారం 21 ఆగస్టు 2026



## కులవృత్తులే సమాజానికి పునాది

### ఆరేపల్లిలో ఎస్.ఆర్. ప్రైమ్ స్కూల్ విద్యార్థుల క్షేత్ర పర్యటనలో కార్పొరేటర్ బారి అపర్ణ జితేందర్

కరీంనగర్,ఆగస్టు 20(వాయిస్ టుడే): కులవృత్తులే సమాజానికి పునాది"అనే నినాదంతో కరీంనగర్ పట్టణం ఎస్.ఆర్ ప్రైమ్ స్కూల్ (జ్యోతి నగర్) నందలి 7,8 తరగతుల విద్యార్థులు గురువారం రోజున క్షేత్ర పర్యటనలో భాగంగా ఆరేపల్లి నీ సందర్శించారు.పల్లె వాతావరణాన్ని ప్రత్యక్షంగా పరిశీలిస్తూ విద్యార్థులు విజ్ఞానాన్ని సముపార్జించారు.ఆరేపల్లిలోని కుమ్మరివాడను సందర్శించిన విద్యార్థులు, మల్లేశం అనే కుమ్మరి వద్ద నుంచి స్వయంగా కుండలు తయారు చేయడంలో గల వివిధ ప్రక్రియలను దగ్గరుండి పరిశీలించి తెలుసుకున్నారు.అలాగే వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించి, రైతుల ద్వారా పాడి పంటలకు సంబంధించిన అమూల్యమైన వ్యవసాయ జ్ఞానాన్ని ఆర్జించారు.పుస్తకాల్లో చదివిన అంశాలను ఇలా పల్లె వాతావరణంలో ప్రత్యక్షంగా చూడటం తమకెంతో ఆహ్లాదాన్ని,సరికొత్త అనుభూతిని కలిగించిందని విద్యార్థులు సంబరపడ్డారు.ఈ క్షేత్ర పర్యటనలో పాల్గొన్న ఆరేపల్లి 1వ డివిజన్ కార్పొరేటర్ బారి అపర్ణ జితేందర్ మాట్లాడుతూ కులవృత్తులే సమాజానికి పునాది అని, విద్యార్థులు ఇలా ఆరేపల్లిని సందర్శించి సంస్కృతిని తెలుసుకోవడం ఎంతో సంతోషాన్నిచ్చిందని తెలిపారు.పాఠశాల డీజీఎం సచిన్ ప్రోత్సాహంతో,పాఠశాల ఏఓ, కోఆర్డినేటర్ ఉపాధ్యాయుల సమక్షంలో ఈ క్షేత్ర పర్యటన విజయవంతంగా నిర్వహించారు.విజయవంతమైన క్షేత్ర పర్యటన పట్ల ఎస్.ఆర్.విద్యాసంస్థల చైర్మన్ వరదా రెడ్డి,డైరెక్టర్ సంతోష్ రెడ్డి ప్రత్యేకంగా హర్షం వ్యక్తం చేశారు.



## అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఘనంగా గ్రాండ్ పేరెంట్స్ కార్నివల్

### గ్రాండ్ పేరెంట్స్ ప్రేమ,ఆప్యాయత జ్ఞానానికి ప్రతీక

కరీంనగర్,ఆగస్టు 20(వాయిస్ టుడే): గ్రాండ్ పేరెంట్స్ నుండి చాలా విషయాలు నేర్చుకునేటివి చాలా ఉంటాయని ప్రత్యేకంగా అభివృద్ధి చెందినటువంటి విషయాలను చాలా స్పష్టంగా తెలుసుకోవాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో వినూత్నంగా ఏర్పాటు చేసిన గ్రాండ్ పేరెంట్స్ కార్నివల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యి మాట్లాడుతూ గ్రాండ్ పేరెంట్స్ నుండి ఎన్నో విషయాలు నేర్చుకునేటి ఉంటాయని ప్రత్యేకంగా కుటుంబంలో వ్యవహరించే విధానం మరియు లక్ష్యాలను సాధించే మార్గాలను తెలుసుకొని అవలంబించాలని వారు సూచించారు.ప్రతి ఒక్కరూ గ్రాండ్ పేరెంట్స్ ను ఆదర్శంగా తీసుకోవాలని మరియు వారి తెలిపిన విషయాలను తూచా తప్పకుండా అమలుపరిచి అగ్రగామిగా ఉండాలని వారు చెప్పారు. కార్యక్రమంలో భాగంగా గ్రాండ్ పేరెంట్స్ కి అనేక వినోదాత్మక కార్యక్రమాలు నిర్వహించారు. గ్రాండ్ పేరెంట్స్ వాళ్ళ వయసును మర్చిపోయి క్రీడల్లో పాల్గొని వాణి ఆనందాన్ని రెట్టింపు చేసుకున్నారు. అనేక అద్భుతమైన కార్యక్రమాలను నిర్వహిస్తున్న విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డిని సాదరంగా సన్మానించి,అభినందించి భవిష్యత్తులో మరిన్ని అద్భుతమైన కార్యక్రమాలను చేపట్టి గ్రాండ్ పేరెంట్స్ లో నూతన ఉత్సాహాన్ని నింపాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫీజుల బకాయిలపై బీజేపీ పోరాటం

### బీజేవైఎం ఆధ్వర్యంలో కరీంనగర్‌లో భారీ 'స్టూడెంట్ మార్చ్'

### రూ.12 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి: రామచందర్ రావు



కరీంనగర్, ఆగస్టు 20 (వాయిస్ టుడే): ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల కోసం కరీంనగర్‌లో బీజేవైఎం ఆధ్వర్యంలో భారీ 'స్టూడెంట్ మార్చ్' నిర్వహించారు. తెలంగాణ చౌక్ నుంచి కలెక్టరేట్ వరకు బీజేవైఎం నాయకులు, వందలాది మంది కళాశాల విద్యార్థులతో కలిసి ర్యాలీ చేపట్టారు. అనంతరం కలెక్టరేట్ వద్ద 'ఫీజుల బకాయి బీజేపీ లడాయి' కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల పట్ల అనుసరిస్తున్న విధానాలను తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఈబీసీ విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు సుమారు రూ.12 వేల కోట్లకు చేరాయని ఆరోపించారు. బకాయిలు విడుదల కాకపోవడంతో కళాశాలల యాజమాన్యాలు విద్యార్థుల సర్టిఫికెట్లను నిలిపివేస్తున్నాయని, ఫలితంగా విద్యార్థులు ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలకు దూరమవుతున్నారని ఆయన అన్నారు. "ఫీజు రీయింబర్స్‌మెంట్ ప్రభుత్వం ఇస్తున్న భిక్ష కాదు.. విద్యార్థుల హక్కు" అని రామచందర్ రావు స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రూ.12 వేల కోట్ల బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

#### ఆందోళనలు ఉద్ధృతం చేస్తాం

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే చెల్లించకపోతే విద్యార్థుల పక్షాన బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళనలను మరింత ఉద్ధృతం చేస్తామని రామచందర్ రావు హెచ్చరించారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులు, కళాశాల యాజమాన్యాలపై పోలీసులు ఆంక్షలు విధించి ఉద్యమాలను అడ్డుకోవద్దని సూచించారు. పోలీసులు ప్రభుత్వానికి అనుకూలంగా కాకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు.

#### పోలీసుల తీరుపై బీజేవైఎం ఆగ్రహం

బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు గణేష్ మాట్లాడుతూ 'స్టూడెంట్ మార్చ్' కార్యక్రమం విషయంలో పోలీసులు అతిగా వ్యవహరించారని ఆరోపించారు. విద్యార్థులు, కళాశాల యాజమాన్యాలను నోటీసులతో భయపెట్టే ప్రయత్నం చేశారని విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని ఆయన అన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం, నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయకుండా ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు. కార్యక్రమంలో చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, రాష్ట్ర అధికార ప్రతినిధి, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, మాజీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, బాస సత్యనారాయణ రావు, కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బొయినిపల్లి ప్రవీణ్ రావు, జిల్లా నాయకులు గుజ్జ శ్రీనివాస్ రావు, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరెడ్ల ప్రవీణ్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు సంగ నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

ఇల్లందకుంట ఆగస్టు 20 (వాయిస్ టుడే): డి సి సి అధ్యక్షులు మేడిపల్లి సత్యం మరియు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొదితల ప్రణవ్ ల ఆదేశాల మేరకు ఇల్లందకుంట మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో, భారతదేశ మాజీ ప్రధానమంత్రి, ఆధునిక భారత నిర్మాణానికి పునాదులు వేసిన మహానేత భారతరత్న రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, ఆయనకు ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ కేవలం ఒక ప్రధానమంత్రి మాత్రమే కాదు. భారతదేశాన్ని భవిష్యత్తు వైపు నడిపించాలని కలలు కన్న దూరదృష్టి కలిగిన నాయకుడని, యువతపై అపారమైన నమ్మకంతో, దేశ అభివృద్ధిలో యువతకు కీలక పాత్ర ఉండాలని విశ్వసించారని అన్నారు.

భారతదేశంలో కంప్యూటర్, టెలికమ్యూనికేషన్ మరియు ఆధునిక సాంకేతిక రంగాల అభివృద్ధికి ఆయన ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇచ్చింది. నేటి డిజిటల్ భారతదేశానికి కనిపించే పునాదుల్లో రాజీవ్ గాంధీ దూరదృష్టి కూడా ఒక ముఖ్యమైన భాగమనీ తెలిపారు. అదేవిధంగా, యువతకు రాజకీయాల్లో మరియు ప్రజాస్వామ్య వ్యవస్థలో మరింత ప్రాతినిధ్యం కల్పించాలనే ఉద్దేశంతో ఆయన కీలకమైన సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. ఓటు హక్కు వయస్సును 21 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాలకు తగ్గించడం ద్వారా కోట్లాది మంది యువతకు ప్రజాస్వామ్యంలో భాగస్వామ్యం కల్పించారని అన్నారు. భారతదేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉంది. అనే ఆలోచనతో ముందుకు సాగిన రాజీవ్ గాంధీ ఆశయాలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని, దేశ సమైక్యత, సాంకేతిక అభివృద్ధి, విద్య, యువత సాధికారత, ఆధునిక భారత నిర్మాణం కోసం ఆయన చేసిన కృషిని మనం ఎప్పటికీ మరచిపోలేమని తెలుపుతూ ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం, ప్రజాస్వామ్య విలువలను కాపాడటం, యువతకు అవకాశాలు కల్పించడం, దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావడం అందరి బాధ్యత అని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. రాష్ట్రంలో సర్ ప్రోగ్రాం లో భాగంగా ఫామ్-6 ద్వారా రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులను ఓటర్ గా నమోదు చేసి ఇల్లందకుంట ఎమ్మార్వో పి మనోజ్ కుమార్ కి ఫామ్స్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గూడెపు సారంగపాణి, కనుమల్ల రామకృష్ణ, ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి, పెద్ది శివకుమార్, ఎక్కేటి సంజీవరెడ్డి, కళ్లెం సత్యనారాయణరెడ్డి, ఏలేటి రఘుపతి రెడ్డి, కనుమల్ల సంపత్, ఎక్కేటి మధుసూదన్ రెడ్డి, గొడుగు మానస, వంగ రామకృష్ణ, బొమ్మ శ్రీనివాస్, మరియు తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

### యువతకు ఓటు హక్కు కల్పించిన మహనీయుడు రాజీవ్ గాంధీ: డా. మేడిపల్లి సత్యం



కరీంనగర్, ఆగస్టు 20 (వాయిస్ టుడే): మాజీ ప్రధాని, భారతరత్న, ఆధునిక భారత నిర్మాత స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను కరీంనగర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ డీసీసీ అధ్యక్షుడు డా. మేడిపల్లి సత్యం, కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ వెలిచాల రాజేందర్ రావు, మాజీ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్, ఏఎంసీ చైర్మన్ ఆకుల నరసయ్య తదితరులు రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం టీపీసీసీ ఆదేశాల మేరకు 18 ఏళ్లు నిండిన యువతకు నూతన ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్ ప్రక్రియలో భాగంగా ఫారం-6 ద్వారా కొత్త ఓటర్ల నమోదుకు దరఖాస్తులను స్వీకరించారు. డీసీసీ అధ్యక్షుడు డా. మేడిపల్లి సత్యం స్వయంగా పలువురు యువతకు ఫారం-6 నింపి అందజేశారు.

#### యువతకు ఓటు హక్కు కల్పించిన ఘనత రాజీవ్‌దే

ఈ సందర్భంగా డా. మేడిపల్లి సత్యం మాట్లాడుతూ.. రాజీవ్ గాంధీ దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం అనేక కీలక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని అన్నారు. ఐటీ, టెలికమ్యూనికేషన్ రంగాల్లో విప్లవాత్మక మార్పులకు పునాదులు వేశారని పేర్కొన్నారు. గ్రామాలు దేశానికి వెన్నెముకగా నిలవాలనే ఉద్దేశంతో స్థానిక సంస్థలను బలోపేతం చేశారని, నూతన విద్యా విధానానికి శ్రీకారం చుట్టడంతో పాటు జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు పునాదులు వేశారని సత్యం తెలిపారు. రాజీవ్ గాంధీ తీసుకొచ్చిన 61వ రాజ్యాంగ సవరణ ద్వారా ఓటు హక్కు వయసును 21 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాలకు తగ్గించారని, తద్వారా దేశ ప్రజాస్వామ్య ప్రక్రియలో యువతను మరింత భాగస్వాములను చేశారని అన్నారు.

# నిరుద్యోగ యువతకు టీఆర్పీ 100 రోజుల ఉచిత కోచింగ్

### ఎస్ఐ, కానిస్టేబుల్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ తదితర ఉద్యోగాలకు శిక్షణ

### రాష్ట్రవ్యాప్తంగా అభ్యర్థులకు కరీంనగర్ కేంద్రంగా తరగతులు

### దరఖాస్తు ఫారమ్‌లు విడుదల చేసిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



కరీంనగర్, ఆగస్టు 20 (వాయిస్ టుడే):నిరుద్యోగ యువతకు ప్రభుత్వ ఉద్యోగాల సాధనలో అండగా నిలిచేందుకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పీ) ఆధ్వర్యంలో 100 రోజుల ఉచిత కోచింగ్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పార్టీ అధినేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా ఆధ్వర్యంలో కరీంనగర్ కేంద్రంగా ఈ శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఎస్ఐ, కానిస్టేబుల్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ తదితర ప్రభుత్వ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీతో నాణ్యమైన శిక్షణ అందించనున్నట్లు మల్లన్న తెలిపారు. కార్యక్రమానికి సంబంధించిన దరఖాస్తు ఫారమ్‌లను పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన విడుదల చేశారు.

ఈ సందర్భంగా మల్లన్న మాట్లాడుతూ ప్రైవేట్ కోచింగ్ సెంటర్లలో భారీ ఫీజులు చెల్లించలేని పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన యువతకు ఉచితంగా శిక్షణ అందించడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని చెప్పారు. ఆర్థిక పరిస్థితుల కారణంగా ప్రతిభ ఉన్న యువత ఉద్యోగ అవకాశాలకు దూరం కాకూడదనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. టీఆర్పీ ఇప్పటికే ఎడ్యుకేషన్ యాప్ ద్వారా వేలాది మంది విద్యార్థులు, నిరుద్యోగులకు విద్యా సేవలు అందిస్తోందని మల్లన్న పేర్కొన్నారు. ప్రత్యక్ష శిక్షణ ద్వారా మరింత మంది యువత ప్రభుత్వ ఉద్యోగాలు సాధించేలా కృషి చేస్తామని తెలిపారు.

#### అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

టీఆర్పీ రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా మాట్లాడుతూ రాష్ట్రంలోని ఉద్యోగార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నిర్ణీత దరఖాస్తు ఫారమ్‌ను పూర్తి చేసి శిక్షణకు హాజరుకావాలని సూచించారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన అనేక మంది విద్యార్థులు కోచింగ్ ఫీజులు భరించలేక ఇంటి వద్దే చదువుకుంటున్నారని, ఫలితంగా పోటీ పరీక్షల్లో స్వల్ప మార్కుల తేడాతో ఉద్యోగాలను కోల్పోతున్నారని ఆయన అన్నారు. అలాంటి అభ్యర్థులకు నాణ్యమైన ఉచిత శిక్షణ అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.

#### టీఆర్పీలో చేరిన ఉపసర్పంచ్

ఈ కార్యక్రమం అనంతరం కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం కొండపల్కల గ్రామ ఉపసర్పంచ్ వాసాల భాను చెందర్ టీఆర్పీ విధానాలకు ఆకర్షితులై పార్టీలో చేరారు. ఆయనకు తీన్మార్ మల్లన్న పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు దండు వినోద్, కరీంనగర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ చాంద్ పాషా, జిల్లా ప్రధాన కార్యదర్శి చిగుర్ల మోహన్, సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ మనోజ్ ఆకుల, రాష్ట్ర యువజన విభాగ సహాయక కార్యదర్శి మహబూబ్ అలీ, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు జింక లావణ్య, జిల్లా మైనారిటీ వైస్ ప్రెసిడెంట్ అంకుష్ శావాలి, జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి మంతెన శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**